# విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 08 ఏప్రిల్ 2025 8 పేజీలు


## 'పది' మూల్యాంకన ప్రక్రియ కలెక్టర్ పరిశీలన

ఒంగోలులోని డి.ఆర్.ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి మూల్యాంకన ప్రక్రియను ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం పరిశీలించారు. 3వ తేదీ నుంచి మూల్యాంకనం జరుగుతుండగా చీఫ్ ఎగ్జామినర్లు 113 మంది, అసిస్టెంట్ ఎగ్జామినర్లు 680 మంది, స్పెషల్ అసిస్టెంట్లు 226 మంది, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్స్ 9 మంది మొత్తం 1,028 పరీక్ష పేపర్ల మూల్యాంకన ప్రక్రియలో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు.

-విశాలాంధ్ర, ఒంగోలు :

● బాల్య వివాహాలను అరికట్టాలి

బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రజలకు సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

- విశాలాంధ్ర, బాపట్ల

2లో

# మందోదయం

కోడి కూయక ముందే

## కిక్కు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : కోడి కూయక ముందే మద్యం కిక్‌లో మందుబాబులు తేలియాడుతున్నారు. గతంలో పండగకో.. ఇంట్లో ఏదైనా శుభ కార్యక్రమం జరిగితేనే మద్యం సేవించే వారు. కానీ ఇటీవల కాలంలో రెండు పెగ్గులు పడితే గానీ కొంతమంది పని చేయటం లేదు.. కునుకు తీయటం లేదు. దీంతో కొంతమంది ఎనీ టైం మత్తులో ఉంటున్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతర్ చేస్తూ మద్యం షాపుల నిర్వాహకులు విచ్చలవిడిగా రేయింబవళ్లు మద్యం అమ్మకాలు చేయిస్తున్నారు. సంబంధిత అధికార యంత్రాంగానికి కనీసం కన్నెత్తి కూడా చూసిన దాఖలాలు లేవు.

- ● ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్
- ● మద్యం సేవించేందుకు షాపుల వద్దే ఏర్పాట్లు
- ● రోడ్ల మీదే మందుబాబుల హంగామా
- ● గ్రామాల్లో యథేచ్ఛగా బెల్ట్ షాపులు
- ● పట్టించుకోని అధికారులు

- జిల్లాలో లాటరీ ద్వారా దక్కించుకున్న మద్యం షాపుల షాపుల్లో 80 శాతం మద్యం షాపుల వద్ద నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించేందుకు ఏర్పాట్లు చేశారు. మద్యం షాపుల నిర్వాహకులు వారి ప్రదేశాల్లో బెల్టు షాపులను విచ్చలవిడిగా ప్రోత్సహిస్తున్నారు. దీంతో గ్రామాల్లో ఏటీఎం సెంటర్లలా ఎనీటైం మద్యం 24/7 అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వ నిబంధనలు మేరకు మద్యం విక్రయాలు జరపాలని బెల్టు షాపులు నిర్వహించకూడదని, మద్యం దుకాణానికి అనుబంధంగా రూమ్‌లు ఏర్పాటు చేయవద్దని, షాపుల్లో ఉదయం పది గంటల నుంచి రాత్రి పది గంటల వరకే మద్యం విక్రయించాలని నిబంధనలు విధించింది. వీటిని అతిక్రమిస్తే భారీ జరిమానాతోపాటు లైసెన్సును

మిగతా 2 లో ...

## నాలుగు కిలోల గంజాయి స్వాధీనం

- చెలామణి చేస్తున్న నలుగురు అరెస్ట్
- ముఠాతో జతకట్టిన ఇంజనీరింగ్ విద్యార్థి
- తల్లిదండ్రులు..అప్రమత్తంగా ఉండాలి
- సీఐ చావా హాజరత్తయ్య సూచన

విశాలాంధ్ర - సింగరాయకొండ : దురలవాట్లు, చెడు స్నేహాలకు అలవాటై జీవితాలను చెడగొట్టు కుంటున్న పిల్లల భవిష్యత్ పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సింగరాయకొండ సీఐ చావా హాజరత్తయ్య పిలుపు ఇచ్చారు. సోమవారం సింగరాయకొండ మండల సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముద్దాయిలను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలులో ఇంజనీరింగ్ విద్యార్థి ఒకరు మాదక ద్రవ్యాలకు పాల్పడి గంజాయి చెలామణి చేస్తున్న ముఠాతో జత కట్టి భవిష్యత్‌ని

మిగతా 2 లో ...

## బాధితులకు పరిష్కారం అందించాలి

ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమము"ను జిల్లా ఎస్పీ దామోదర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో పోలీస్ అధికారులు స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సానుకూలంగా స్పందించి ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదుల గురించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా

మిగతా 2 లో ...

## కంప్యూటర్ యుగమైనా.. వ్యవసాయానికే ప్రాధాన్యత

అఖిల భారత సామాజిక సమరసత వేదిక కన్వీనర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-ఒంగోలు : ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా జీవం ఉన్న ప్రతి జీవికి నిరంతరంగా పట్టెడన్నం అందించేందుకు నేటి కంప్యూటర్ యుగంలో సైతం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని అఖిల భారత సామాజిక సమరసత వేదిక కన్వీనర్ శ్యాంప్రసాద్ అన్నారు. సోమవారం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సమావేశపు హాలులో జరిగిన "వ్యవసాయ అభివృద్ధికి రైతులు, రైతు కూలీల సమైక్యత లోగల ఆవశ్యకత" అనే అంశంపై సమావేశంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి బి.వి.ఎస్. పి.ఎం.డిగ్రీ కళాశాల అధినేత బి.సూర్య నారాయణ అధ్యక్షత

మిగతా 2 లో ...

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో పేదలకు నిర్మిస్తున్న గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎంపిడిఓలను, గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి, గృహ నిర్మాణాల పురోగతి, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, వర్క్ ఫ్రమ్ హోం సర్వే,సీ జిఎస్‌డబ్ల్యుఎస్, మిస్సింగ్ సిటిజన్స్ మ్యాపింగ్ అంశాలపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

## వ్యవసాయానికే అధిక ప్రాధాన్యత

**(మొదటిపేజీ తరువాయి)**

వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయినటువంటి రైతే రాజు అని, అయితే రైతుకు గిట్టుబాటు ధర లేని కారణంగా,చీడ పీడల కారణంగా ఫలసాయం తగ్గడం వల్ల ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కొంవాల్సి వస్తుందని అన్నారు. ప్రధాన వక్త శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం పట్ల రైతుల్లో చైతన్యం తీసుకొని రావాలని, అదే సమయంలో పశు పోషణ, పశు సంపదను వృద్ధి చేసుకుంటూ గేదెలను, గోమాతలను పెంచుతూ సేంద్రీయ వ్యవసాయాన్ని చేపట్టడం ద్వారా గణనీయ మైన వ్యవసాయ ఉత్పత్తులను పొందడం టోబాటుగా ఆరోగ్య వంతమైన వ్యవసాయ ఉత్పత్తులను పొందవచ్చునని అన్నారు. దేశంలో ఆహార ధాన్యాలకు ఎటువంటి కొరత లేకుండా ఆహార భాండాగారంగా భారతావని విరాజిల్లెందుకు అటు రైతులు,ఇటు రైతు కూలీలు సమిష్టిగా పని చేస్తూ, నిర్దేశించుకున్న వ్యవసాయ ఉత్పత్తులను పొందడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. మరో వక్త, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫౌండేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికముక్కు సుబ్బయ్య మాట్లాడుతూ మారిన కాలానికి అనుగుణంగా వ్యక్తుల ఆలోచనలు, అభిప్రాయాలలో సైతం మార్పులు రావాలని, రైతు సోదరులు రైతు కూలీలతో స్నేహ పూర్వకంగా కలిసి, మెలిసి ఉంటూ గణనీయమైన వ్యవసాయ ఉత్పత్తులను పొందడం తోబాటుగా ఆశించిన మేరకు ఫల సాయాన్ని కూడా పొంద వచ్చునని అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కనిగిరి ప్రాంతంలో వ్యవసాయానికి ఆమోద యోగ్యమైన భూములు ఉన్నప్పటికీ సాగునీటి కొరత కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ ఎక్కువ భాగం మెట్ట పైర్లను మాత్రమే సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ నిడమానూరి. కళ్యాణ చక్రవర్తి, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తోబాటు బోధన,బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాలుగు కిలోల గంజాయి స్వాధీనం

**(మొదటిపేజీ తరువాయి)**

చెడగొట్టున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ దామోదర్, ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు స్వీయ పర్యవేక్షణలో సింగరాయకొండ సర్కిల్ పరిధిలోని టోల్ ప్లాజా వద్ద టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వర రావు ఆధ్వర్యంలో పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో అక్రమంగా గంజాయి చెలామణి, తరలింపు చేస్తున్న నలుగురు సభ్యుల ముఠా గుట్టు రట్టయిందన్నారు. గంజాయి తరలిస్తున్న రాజుగారి తోట గుంటూరుకి చెందిన గాజుల రాజు, చిత్తూరు జిల్లా అంజూరుకి చెందిన పల్లం కిరణ్, ఒరిస్సా రాష్ట్రం కోరాపుట్‌కి చెందిన బీమా కోరా, ఖాజు కిలాలను అరెస్టు చేసి రిమాండ్‌కి పంపడంతో పాటు వారివద్ద నుండి స్వాధీనం చేసుకున్న నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని కోర్టుకి పంపినట్లు ఆయన వివరించారు. ఇంజనీరింగ్ విద్యార్థిగా ఉంటూ చెడు అలవాట్లు మత్తు పదార్థాలకు బానిసై ఈ ముఠాతో చేతులు కలిపి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాస్పై మహేంద్ర, నాగమల్లేశ్వరావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు పరిష్కారం అందించాలి

**(మొదటిపేజీ తరువాయి)**

చూడాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుటుంబ సమస్యలు, చీటింగ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఇన్స్పెక్టర్ జగదీష్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

**కలెక్టర్ జె.వెంకటమురళి**

విశాలాంధ్ర - బాపట్ల : బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ప్రజలకు సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక పురపాలక సంఘ ఉన్నత పాఠశాల నుండి పాత ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పీఎస్‌కే నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలు, చీరాల మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆరోగ్య శాఖ ఆరోగ్య కరమైన ప్రారంభం - ఆశాజనక భవిష్యత్తు అనే లక్ష్యంతో ముందుకు వెళుతుందని ఆయన తెలిపారు. జన్మనిస్తూ ఏ తల్లి చనిపోకూడదని.. జన్మిస్తూ ఏ శిశువు మరణించకూడదన్నారు. సరైన వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలన్నారు. వయసు రాకమునుపే వివాహాలు చేస్తే తల్లికి ప్రసవ సమయంలో ఇబ్బందులు, తల్లికి లేదా బిడ్డకు ఆరోగ్యపరమైన,ప్రాణాంతకమైన సమస్యలు వస్తాయన్నారు. అమ్మాయికి 21 సంవత్సరాలు, అబ్బాయికి 23 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని తెలిపారు. సామాజిక కార్యకర్తలు, అంగన్‌వాడి, వైద్య శాఖ సిబ్బంది ఎక్కడైనా బాల్య వివాహాలను గమనిస్తే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలన్నారు. బాల్యవివాహాలను ఆపి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. గర్భం దాల్చిన వారికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే వైద్య సేవలను క్రమం తప్పకుండా ఉపయోగించుకోవాలన్నారు. రక్తహీనత ఉన్నప్పుడు ప్రభుత్వం అందించే మందులను వాడుకొని ఆరోగ్యకరంగా ఉంటూ ఆరోగ్యమైన బిడ్డలకు జన్మనిచ్చే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా శిశువు జన్మించిన తర్వాత వారికి క్రమం తప్పకుండా మందులను, వ్యాక్సిన్లను సకాలంలో వేయించాలన్నారు. అంగన్వాడీల ద్వారా అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. పాత కాలంలో లాగా ఇంటివద్ద ప్రసవాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లికి, పిల్లలకు ఎటువంటి ప్రాణ సంకటం రాకుండా ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సంవత్సరం వారోగ్య వైద్య శాఖ ఈ విషయానికి పునరంకితం అయిందని ప్రజలు పూర్తి అవగాహన పొందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# హామీలు అమలు ఏది..?

**వైసీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్**

విశాలాంధ్ర - సిఎస్ పురం : ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని వైసిపి కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక ఆర్ఎంఎస్ కళ్యాణ మండపంలో సోమవారం వైసీపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక చెరువు కట్ట వద్ద నుంచి ఆర్ఎంఎస్ కళ్యాణ మండపం వరకు వైసిపి నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. వైసిపి మండల అధ్యక్షుడుగా నూతనంగా ఎంపిక చేసిన ఉప్పలపాడు గ్రామానికి చెందిన పాలుగుళ్ళ మల్లికార్జున రెడ్డి ని సన్మానించి మండల పార్టీ బాధ్యతలను అప్పగించారు. దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను సకాలంలో అమలు చేశారన్నారు. కరోనా కష్ట కాలంలో సైతం సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అయితే చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలను ఇచ్చి, మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి గెలిచారన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయక పోగా, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రశ్నించే వారిని భయపెట్టాలని చూస్తున్నారన్నారు. పార్టీ మండల నూతన అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి సారథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులకు విజయం చేకూర్చాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మాట్లాడుతూ జమిలీ ఎన్నికలు వచ్చినా, లేదా 2029 ఎన్నికలలో నైనా వైసిపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. పార్టీ మండల నూతన అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయక నాయకులు, కార్యకర్తల సలహాలను తీసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. దుగ్గి రెడ్డి జయ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి కనిగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పులి శాంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, భువనగిరి వెంకటయ్య, షేక్ బుజ్జి, మేకల బాలు, మితికేల గురవయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, సిహెచ్ రాధాకృష్ణారెడ్డి, ముదుమాల నారాయణరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, పులి రామచంద్రారెడ్డి, మాల్యాద్రి రెడ్డి, పటాన్ మహబూబ్, చల్ల రాఘవులు, షేక్ గౌస్, షేక్ రజాక్, ఎం పెద్దన్న, సిద్ధమూర్తి మల్లికార్జున రెడ్డి, దుగ్గిరెడ్డి రమణారెడ్డి, దుద్దుకూరి శ్రీనివాసులు, అంబాల శేఖర్ రెడ్డి, పులిమి ఆదినారాయణ, వాడ లక్ష్మిరెడ్డి, పాలుగుళ్ళ నాగిరెడ్డి పాల్గొన్నారు.

## మందోదయం

**(మొదటిపేజీ తరువాయి)**

సైతం రద్దు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించింది. కానీ మద్యం వ్యాపారులు ఇవేమీ పట్టించుకోవడంలేదు.

- మద్యం షాపుల్లో లూజు అమ్మకాలకు అనుమతి లేదు. కానీ కొంతమంది మద్యం వ్యాపారులు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. మద్యం దుకాణాల వెనుక షాపుల గోడలకు బల్లలు ఏర్పాటు చేశారు. మద్యం విడి అమ్మకాలతో పాటు మద్యం సేవించడానికి మందు బాబులకు సకల సదుపాయాలు కల్పిస్తున్నారు. టేబుళ్లు, కుర్చీలు వేసి వాటర్ ప్యాకెట్లు, తినుబండారాలను అందుబాటులో ఉంచుతున్నారు. జిల్లాలో బాపట్ల, రేపల్లె, చీరాల,పర్చూరు ప్రాంతాల్లో అధికంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. ఐదు నిమిషాల్లో మద్యం అందుబాటులో ఉండేలా బెల్టు షాపులు ఉన్నాయనటంలో అతిశయోక్తి లేదు. బాపట్ల మండలం వెదుళ్లపల్లి జాతీయ రహదారి పక్కన రమ్య వైన్స్, శ్రీనివాస మద్యం షాపు వద్ద ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్ చేస్తూగోడకు చెక్కతో బల్లలు అమర్చి మద్యం తాగే ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా సమయపాలన లేకుండా నిత్యం మద్యం విక్రయాలు జరుపుతున్నారు. బాపట్ల పట్టణంలో మార్కెట్ యద్ద ఎప్పుడూ రద్దీగా మద్యం ప్రియులు కనిపిస్తున్నారు. అక్కడే కొనుగోలు సేవించటంతో పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. పిట్టలవానిపాలెం మండలం, కర్లపాలెం, పెదగొల్లపాలెం వెళ్లే రోడ్డులో మద్యంబాబులు షాపు వద్దే తాగే ఏర్పాట్లు చేశారు. వాహనాలు రోడ్డుపై నిలపటం తాగి రోడ్డు మీదకు వచ్చి నానా హంగామాలు చేయటం పరిపాటిగా మారింది. ఇప్పటికైన ఎక్సైజ్ పోలీసు శాఖ పట్టించుకుని ప్రభుత్వ నిబంధనలు మేరకు విక్రయాలు జరిగేలా షాపుల వద్ద సేవించకుండా చూడాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది.

# కేజీబీవీలో ఉత్తమ ఫలితాలే లక్ష్యం

### కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**విశాలాంధ్ర-వెలిగండ్ల :** కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు కృషి చేయాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెలిగండ్ల కస్తూర్బా గాంధీ పాఠశాలలో జూనియర్ కళాశాల కొరకు ఆదనపు తరగతి గదుల కొరకు 149.05 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదులు కొరకు భూమి పూజ, శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులను ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయినిలు కృషి చేయాలని అన్నారు. బాలికలు పాఠశాల విద్య నుండి కళాశాల వరకు ఒక ప్రాంతంలో విద్యను ఏర్పరిచి వారికి కావలసిన అవసరాలను ప్రభుత్వం సమకూరుస్తుందని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. ఆ విద్యార్థినులు కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గౌదకట్ల హరికృష్ణ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, కొండు విజయ భాస్కర్ రెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి (పైలట్), మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య, యేరువ చెంచి రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సానా జైపాల్ రెడ్డి, సోము చౌడారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, వెన్న రమణారెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## పశువులకు నీటి ఎద్దడి రాకూడదు

**విశాలాంధ్ర-సంతనూతలపాడు :** మండలంలోని మద్దులూరు గ్రామం నందు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా వేసవిలో పశువులకు నీటి ఎద్దడి రాకుండా నీటి తొట్టి ఏర్పాటుకు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు భూమికి శంకుస్థాపన పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు ఏపీవో వసంతి టిడిపి నాయకులు నువ్వుల మీరయ్య తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు దాసరి రవి నన్నూరి నాగేశ్వరరావు టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర మండలి స్టాక్ పాయింట్ పరిశీలన

**విశాలాంధ్ర-కొనకనమిట్ల :** సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్కీంలో భాగంగా విద్యార్థులకు ఇచ్చే పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫారం, బూట్లు, సాక్షులు, బెల్టులు డిక్షనరీలు తదితర వస్తువులను మండలంలోని పెదారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టాక్ పాయింట్‌ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ,రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్‌ల ఆదేశాల మేరకు, సోమవారం రాష్ట్ర పరిశీలకులు పి.రమేష్ కుమార్ జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారీ సోనీ రూతులు పరిశీలించారు. ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈఓ 2 నరసింహారావు సిఆర్పిలకు కార్యాలయ సిబ్బందికి సమావేశం నిర్వహించి వారికి సూచనలు సలహాలు చేశారు.

## ఇంటి స్థలాలకు ట్యాక్సీ డ్రైవర్లు దరఖాస్తులు

**విశాలాంధ్ర-పామూరు :** ఇంటి స్థలాలు ఇవ్వాలని పట్టణంలోని ట్యాక్సీ డ్రైవర్లు 90 మంది దరఖాస్తులను సోమవారం జనసేన నాయకులు షేక్ సంధాని ఆధ్వర్యంలో తహసీల్దార్ రమణారావుకి అందజేశారు. సందాని మాట్లాడుతూ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని నిరుపేదలైన టాక్సీ డ్రైవర్లు స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు. ఇంటి స్థలాలకు అనుకూలమైన అసైన్మెంట్ లేక ప్రభుత్వ భూములను పరిశీలించాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి ఫోన్ చేసి తహసీల్దార్‌కి చెప్పినట్లు సందాని తెలిపారు.

## పన్ను కట్టేందుకు బారులు..

**విశాలాంధ్ర-గిద్దలూరు :** గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన రెండు ప్రత్యేక కౌంటర్ల నందు ఐదు శాతం ఇంటి పన్ను తగ్గింపుతో పన్ను చెల్లించుటకు పట్టణ ప్రజలు బారులు తీరారు. నగర పంచాయతీ వారు వారికి ఎప్పటికప్పుడు మంచినీటి ఏర్పాటు చేసి ఎవరు నిల బడకుండా కుర్చీలు, ఎండ పడకుండా షామియానా ఏర్పాటు చేసి ఉన్నారు. పన్ను కట్టుటకు పట్టణ ప్రజలు సుముఖంగా ఉన్నందుకు వారికి కమీషనర్ ఐ.శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇంటి పన్నుపై 5శాతం తగ్గింపు అవకాశం ఈనెల చివరి వరకు మాత్రమే ఉంటుందని పట్టణ ప్రజలు ఈ సువర్ణవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఐ శ్రీనివాసులు వారు ఒక ప్రకటనలో తెలిపారు. పన్ను చెల్లింపుదారులకు ఇబ్బందులు లేకుండా నగర పంచాయతీ వారు ఏర్పాటు చేసిన వసతులపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డిని కలసిన నాయకులు

**విశాలాంధ్ర-పెద్ద దోర్నాల :** మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని సోమవారం మండల టిడిపి నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీశైలం వెళ్లి దైవ దర్శనం చేసుకొని తిరిగి వెళ్తుండగా మార్గమధ్యంలోని దోర్నాల లహరి హోటల్ వద్ద దోర్నాల మండల టిడిపి కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, టిఎన్టిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన మండల కన్వీనర్ కే.మురళి, టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రైవేటు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల

**విశాలాంధ్ర-గిద్దలూరు :** పట్టణంలోని షాదీఖానాలో కోటగడ్డ వీధికి చెందిన షేక్ దస్తగిరి సాహేబ్ కుమార్తె నిఖా కార్యక్రమంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు నంది శ్రీనివాసులు,లోక్కూ రమేష్, శ్రీనివాస రెడ్డి,భాష మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'బూచేపల్లి'కి జన్మదిన శుభాకాంక్షలు

**విశాలాంధ్ర-కొనకనమిట్ల :** వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఒంగోలు వైసీపీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి, మండలం వైసిపి నాయకులు బూచేపల్లి కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎంపీపీ మురళీకృష్ణ, జడ్పిటిసి సభ్యులు అక్కి దాసరి ఏడుకొండలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు మెట్టు వెంకటరెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరుగురి కోటేశ్వరరావు ఉన్నారు.

# కేజీబీవీలో అడ్మిషన్లు ప్రారంభం

**విశాలాంధ్ర-గిద్దలూరు :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) విద్యార్థినులకు ఉన్నతమైన విద్య అందించేందుకు ప్రతిష్టాత్మకంగా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనదని, ఆర్థికంగా వెనుకబడ్డ కుటుంబాల బాలికలకు ఉచితంగా విద్య, వసతి, భోజనం అవకాశాలు ఈ విద్యాలయాల్లో కల్పించబడతాయని శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌కు, 7,8.9,10 మరియు 12 తరగతులలో మిగిలిన సీట్లకు ఈ నెల 11వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించ బడతాయని, అర్హులైన వారు, ఆసక్తి వున్నవారు

దరఖాస్తు చేయాలని సూచించారు. మన గిద్దలూరు నియోజవర్గంలో అర్ధవీడు, బెస్తవారిపేట, రాచర్ల మరియు కొమరోలు (రాజుపాలెం)లలో కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయని, మన నియోజక వర్గంలో ఆసక్తి ఉన్న తల్లిదండ్రులు/ యువతులు వారి చిన్నారుల దరఖాస్తులు వెంటనే సమర్పించగలరని తెలియజేశారు. ఇది రాష్ట్రంలోని బాలికా విద్యకు పట్టం కట్టే మరో అడుగని, మన బాలికలు విద్యా పురోగతిలో ముందుండేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

**వ్యవసాయ అధికారి సుధాకర్**

**విశాలాంధ్ర - సింగరాయకొండ :** ప్రకృతివ్యసాయ పద్ధతులు ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లును మార్కెట్ స్టాల్ యంఏఓ సుధాకర్ ఆధ్వర్యములో మండల ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యావంతమైన ఎలాంటి రసాయన ఎరువులు పురుగు మందులు వాడకుండా సేంద్రియ ఎరువులు కషాయలతో పండించిన కూరగాయలు ఆకుకూరలు పండ్లు కొనగోలు చేసుకొని మన ఆరోగ్యం కాపాడు కోవాలని, ఈ విధంగా పండంచిన పంటలను ప్రతి సోమవారం స్టాల్స్ పెట్టి ప్రజలకు అందిస్తున్నారని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతివ్యసాయ విభాగంమండల ఇంచార్జ్ వెంకటరమణ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## నోటి క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

**విశాలాంధ్ర-పెద్ద దోర్నాల :** వరల్డ్ హెల్త్ డే సందర్భంగా పెద్ద దోర్నాల మండలంలోని గవర్నమెంట్ హాస్పటల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వారి ద్వారా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అలాగే నోటి క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. హాస్పిటల్స్ ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ టి వైద్య సంజీవ్ ఆధ్వర్యంలో జరిగింది. సూపర్డెంట్ మాట్లాడుతూ అందరూ నోటి క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అలాగే పంటి డాక్టర్ కళా సంధ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నూట శుభ్రత పాటించాలి, కైని, పాన్ పరాగ్, మద్యపానానికి దూరంగా ఉండాలి. ఆహారము తిన్న తర్వాత నోరు పుక్కిలించాలని తెలియజేశారు. అలాగే డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ క్యాన్సర్ రాకుండా ఉండాలి అంటే, ప్రతి ఒక్కరూ మంచి పౌష్టిక ఆహారం తీసుకుని ధూమపానానికి దూరంగా ఉండాలి. అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మెర్సీ ప్రియాంక, హెడ్ నర్స్ ఎలిజబెత్, ఆరోగ్య మిత్ర మందగిరి చంద్రశేఖర్, ఫార్మాటిస్ట్ పిచ్చి రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, అలాగే దోర్నాల మండలం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్. సచివాలయం హెల్త్ వర్కర్స్. ఆశా వర్కర్స్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**CHANGE OF SURNAME**

I, **Vijaya Prasanna Nariseti**, hereby declare that I have applied for a passport. As per my **10th standard marks list**, my father's name is **Veeranjaneyulu** and my mother's name is **Ashoka Devi**. However, their respective Aadhaar cards reflect their names as **Veeranjaneyulu Nariseti and Ashoka Devi Nariseti.** I confirm that this discrepancy has been attested to by an affidavit. I further declare that the surname **"Nariseti"** is common to all family members, including myself, my father, and my mother. for all purposes.

## అగ్ని ప్రమాదంలో పూరిగుడిసె దగ్ధం

**విశాలాంధ్ర-కొమరోలు :** మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పూరిగుడిసె అగ్నికి ఆహుతి అయ్యింది. అయ్యవారిపల్లెలో అబ్బూరి మాలకొండయ్యకు చెందిన పూరిగుడిసెలో ఆదివారం రాత్రి గ్యాస్ సిలిండర్ పేలడంతో పూరిగుడిసె అగ్నికి ఆహుతి అయింది. ఈ ఘటనలో 8 తులాల బంగారం, రూ.3 లక్షల నగదు, రూ.3 లక్షల విలువచేసే ఇంటి వస్తువులు కాలిపోయినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు.

## బాధితులకు ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-కొమరోలు :** మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో బాధితులు అబ్బూరి నరసింహులుకు నల్లగుంట్ల ఎంపిటిసి వెంకటేశ్వరరెడ్డి ఆర్థికసాయం అందచేశారు. అయ్యవారిపల్లెలో అబ్బూరి నరసింహులు చెందిన పూరిగుడిసె ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయిపోయింది. అబ్బూరి నరసింహులు కుటుంబానికి పెద్ద మొత్తంలో ఆస్తినష్టం జరిగడంతో, వారి కుటుంబం కట్టుబట్టలతో నిలిచారు. నరసింహులు కుటుంబాన్ని ఆదుకోవడానికి నల్లగుంట్ల ఎంపిటిసి చెన్నారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి రూ.5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నల్లగుంట్ల పంచాయతీ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 49సార్లు అశోక్ రెడ్డి రక్తదానం

**విశాలాంధ్ర-కొమరోలు :** మండలంలోని నల్లగుంట్ల గ్రామానికి చెందిన మేమున్నాం సేవాసమితి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డి 49 సార్లు రక్తదానం చేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. హైదరాబాద్ నగరంలోని సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్ నందు ఓ మహిళకు ప్రాణాపాయ పరిస్థితిలో అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్త కణాలు అవసరం కాగా వాట్సాప్ గ్రూప్‌లో విషయం తెలుసుకున్న మేమున్నాం సేవాసమితి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డి హాస్పిటల్ వెళ్లి ఓ పాజిటివ్ రక్త కణాలు ఇవ్వడం జరిగింది. పేషెంట్ కుటుంబ సభ్యులు అతనికి కృతజ్ఞతలు తెలిపారు. చల్లా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే నినాదాన్ని పాటించాలని తెలిపారు.

## 9న ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల

**విశాలాంధ్ర-సంతనూతలపాడు :** మండలంలోని గుమ్మలంపాడు గ్రామ సమీపంలో స్వయంభుగా వెంచేసియున్న ప్రసన్నాంజనేయ స్వామి వారి 60వ వార్షిక తిరునాల ఈ నెల 9న వైభవంగా జరగనున్నదని ఆలయ అర్చకులు అన్నా వర్జుల శ్రీనివాస్ మూర్తి శాండిల్య తెలిపారు. ఆలయము నందు ప్రసన్నాంజనేయ స్వామి వారికి కుంకుమ ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ ధర్మకర్త బొడ్డపాటి రమణారావు ఈ వేడుకలను పర్యవేక్షిస్తున్నారు. భక్తుల కోరికలు తీర్చే ప్రసన్నాంజనేయ స్వామికి భక్తులు పొంగళ్ళు పెట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు తమ తమ మొక్కుబడులను తీర్చుకుంటారు. సంతనూతలపాడు, ఒంగోలు, కొండెపి, మద్దిపూడి, చీమకుర్తి, పొదిలి టంగుటూరు తదితర మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఈ తిరునాళ్లకు విచ్చేస్తుంటారు. టిడిపి వైసిపిల నుండి విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేస్తున్నారు. ఎద్దుల బండ్లను కూడా రైతులు ఆలయ చుట్టూ ప్రదర్శనలు చేయించి తమ తమ మొక్కుబడులను తీర్చుకుంటుంటారు అందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీకాంత్ బాబు ఆధ్వర్యంలో సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు భద్రత చర్యలు పర్యవేక్షణ చేపట్టనున్నారు.

## 'క్విస్' కళాశాలలో డ్రోన్ వర్క్ షాప్ ప్రారంభం

**విశాలాంధ్ర-ఒంగోలు :** స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రోన్ టెక్నాలజీ, వినియోగంపై ఐదు రోజుల బూట్ క్యాంప్ ప్రారంభమైంది. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, ఎన్ ఐటీ రూర్కెలా సంయుక్తంగా ఈ క్యాంప్‌ని నిర్వహిస్తున్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వారి సౌజన్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలిపారు. రామానుజన్ సెమినార్ హాలులో సోమవారం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీబీటీ మిశ్ర ప్రొఫెసర్ కౌశిక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చీఫ్ కో – ఆర్డినేటర్ గా ఎన్ ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ డాక్టర్ బాలాజీ వ్యవహరించగా క్విస్ కళాశాల డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్ సీడీఈ డీన్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కౌశిక్ కుమార్ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ రానున్న కాలంలో ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఇలాంటి అవకాశం రావడం మీరందరూ చేసుకున్న అదృష్టం అని, దాన్ని సద్వినియోగ పరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించిన మాట్లాడిన డాక్టర్ సుబ్బారావు డ్రోన్ టెక్నాలజీ అనేది భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందని, ఎన్ ఐటీ రూర్కెలా లాంటి పెద్ద ఇన్ స్టిట్యూషన్స్ నుంచి ఇలాంటి వర్క్ షాప్ లు జరగడం మీకు ఎంతగానో ఉపయోగకరం అని అన్నారు. ఈ సర్టిఫికెట్ కి చాలా విలువ ఉంటుందని, నిజానికి ఇలాంటి అవకాశం చాలా అరుదుగా లభిస్తుందని, క్విస్ కళాశాల విద్యార్థులకు మీకు లభించడం అదృష్టంగా భావించి దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్విస్ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు చక్కటి విద్యను, రిసెర్చ్ వర్క్ చేసేలా చక్కటి అవకాశాలు కల్పిస్తుందని ఆయన అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో డ్రోన్ వినియోగం విపరీతంగా పెరిగిందని, విజయవాడ వరదల్లో, పోలీసులు నిఘా వ్యవస్థను పటిష్టం చేసేందుకు డ్రోన్‌లు ఎంతగానో ఉపయోగపడ్డాయని గుర్తు చేసుకున్నారు.

## పుస్తకాలు పంపిణీ

**విశాలాంధ్ర-పామూరు రూరల్ :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ ఉచిత పుస్తకాలతో పాటు మధ్యాహ్న భోజనం కూడా ఉచితముగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, సైన్స్ విద్యార్థులకు చక్కటి ల్యాబ్ ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన తరగతి గదులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని అవకాశమును పరిసర ప్రాంత విద్యార్థులు సద్వినియోగించుకోవాల్సిందిగా సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జి.రమణయ్య, జబీన్ వాసన్, నాగభూషణం, రాధిక, రవికాంత్, బ్రహ్మారెడ్డి, మురళి, ఐజాక్ ప్రభాకర్, నాగార్జున, కృష్ణారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయ రెడ్డిని కలసిన వైసీపీ నేతలు

**విశాలాంధ్ర-పెద్ద దోర్నాల :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ త్రిపురాంతకం మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయ రెడ్డిపై కక్ష సాధింపులో భాగంగా అక్రమ అరెస్ట్ కాబడి బెయిల్‌పై విడుదలైన ఆంజనేయ రెడ్డిని సోమవారం. మర్యాద పూర్వకంగా దోర్నాల మండల వైసీపీ నాయకులు కలిశారు. వైఎస్ఆర్సిపి దోర్నాల మండలం కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి, దోర్నాల మండల ఎంపీపీ గుమ్మా పద్మజ యల్లేష్ ,వైస్ ఎంపీపీ దర్శనం నాగయ్య, యడవల్లి మాజీ సర్పంచ్ వెన్నా రంగారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గోల్మారి రాజశేఖర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ వెన్నా బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

## పగడాల ప్రవీణ్ మృతికి నివాళులర్పించిన పాస్టర్లు

**విశాలాంధ్ర-పామూరు రూరల్ :** స్థానిక బాప్టిస్ట్ చర్చ్ నందు సోమవారం పామూరు మండల పాస్టర్స్ మరియు ఇవాంజి లిస్ట్ ఆధ్వర్యంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్‌కు ఘన నివాళులు అర్పించారు. కనిగిరి నియోజకవర్గ పాస్టర్స్ వైస్ ప్రెసిడెంట్ కే.చిట్టిబాబు, మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ మరణానికి గల కారణాలను తెలియజేయాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆర్ జోసెఫ్, సలహాదారుడు జి ప్రసాద్, ఎన్ ఏలియా, మండల అధ్యక్షుడు సిహెచ్ సుకుమార్, ప్రధాన కార్యదర్శి ఎం ఆనంద్ జోసెఫ్, ట్రెజర్ కె ధానం మరియు మండల పాస్టర్లు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులు ఐక్యతతో సమస్యలు పరిష్కరించుకోవాలి

**జిల్లా అధ్యక్షులు పీఎస్ బాబు**

**విశాలాంధ్ర-పామూరు :** విశ్వబ్రాహ్మణులందరూ ఐక్యమగా కలిసిమెలిసి ఉండి సమస్యలను తమ దృష్టికి తెస్తే పరిష్కారమునకు కృషి చేస్తామని విశ్వబ్రాహ్మణుల జిల్లా సంఘం అధ్యక్షులు పిఎస్ బాబు అన్నారు. నూతనంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన పిఎస్ బాబు (పులివర్తి సాయిబాబా) జిల్లా పర్యటనలో భాగముగా సోమవారం మండల కేంద్రమైన పామూరు వచ్చారు. స్థానిక జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానంలో మండల విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నొస్సం నాగేంద్ర చారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడం జరిగింది. జిల్లా విశ్వబ్రాహ్మణల సంఘం జిల్లా అధ్యక్షులు పిఎస్ బాబును మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ ఉద్యోగ సంఘం అధ్యక్షులు రావూరి లక్ష్మయ్య, కొండూరు విశ్వసేన్, ఒంగోలు నగర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కీనల శ్రీనివాసులు చారి, వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం గౌరవ అధ్యక్షులు వినుకొండ రామాచారి, విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ రాష్ట్ర నాయకులు పెరమం విజయ్ కుమార్ చారి, మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పెనువర్తి ప్రసాద్ చారి, నెల్లూరు రఘు ఆచారి, శేఖర్ చారి, మల్లికార్జున చారి, పెరమన బాల బ్రహ్మాచారి, పోలిచర్ల బాల బ్రహ్మం చారి, వినుకొండ సురేష్ చారి, పెనువర్తి కృష్ణమాచారి, నొస్సం సుభాష్ చారి, మంగంపేట ప్రసాద్ చారి మండల తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా పాలనాధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేశామని, ప్రజలు, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ కొసనా సత్యనారాయణ, గ్రామకార్యదర్శి ఆళ్ళ మస్తాన్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొల్లా రామబ్రహ్మం, కనుమూరి కోటేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది, కార్మికులు ఉన్నారు.

## దుండగులను శిక్షించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాజస్థాన్ రాష్ట్రంలో దళిత యువతిపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులకు చట్టపరంగా శిక్షించాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ అన్నారు. చీరాల మండల తహశీల్దార్ కార్యాలయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆ యువతి కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నివిధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు జరుగకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - బాపట్ల : ఈ నెల 14 భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని దళిత ప్రజా సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళిని కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్‌కు ఏఎన్‌పీఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ జి.చార్వాక ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చార్వాక మాట్లాడుతూ కలెక్టర్ సానుకూలంగా అధికారులతో సంప్రదించి వారి సలహాలు సూచనలు తీసుకుని అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేలా చూడాలని జిల్లా సాంఘీక సంక్షేమ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, జై భీమ్ భారత్ పార్టీ బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడు కొచ్చర్ల వినయ్‌రాజ్, సీనియర్ నాయకులు శ్యామ్,దాసి నాగేశ్వరరావు, మోసెస్, కంచర్ల వెంకటగిరి, మన్నం నతానియేలు, గుజ్జర్లపూడి పద్మ చైతన్య తదితరులు పాల్గొన్నారు

## అన్న సంతర్పణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం ఈపురుపాలెం గ్రామ పంచాయితీ పద్మనాభుని పేట శ్రీ సీతారామ పందిరిలో కొలువై ఉన్న శ్రీ సీతా రాములను చీరాల నియోజక వర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య సందర్శించారు. అనంతరం శ్రీ సీతారాములకు ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్న సంతర్పణలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసా దం భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో గుద్దంటి చంద్రమౌళి, కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ జె. వెంకటమురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ఆర్జీల పరిష్కారాన్ని అర్జీదారుల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకొని ప్రభుత్వానికి పంపాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు అర్జీలను పరిష్కరించిన తరువాత సంబంధిత పంచాయతీ కార్యదర్శులు గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి ఆడియో తీసుకొని వారితో సెల్ఫీ దిగి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో జరిగిన డి.ఆర్.సి సమావేశంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యల రిపోర్టులను తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్. భీమయ్య ,జిల్లా గ్రామీణనీటి సరఫరా శాఖ ఎస్.ఇ అనంత రాజు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి

### వైద్యాధికారి డాక్టర్ జి.శ్రావణి

విశాలాంధ్ర - కొరిశపాడు : ఆరోగ్యకరమైన ఆరంభం ఆశాజనక భవిష్యత్తు అనే సూక్తిని ప్రతి ఒక్కరు పాటించాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని ఈ నినాదాన్ని క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలపై ఉందని మేదరమెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి.శ్రావణి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని హెల్ప్ టి ఐ మెదరమెట్ల ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం (దిషా) ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్స్ కు ఏఎన్ఎంలు, విద్యార్థిని విద్యార్థులకు వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ మానసిక ఒత్తిడి అపరిశుభ్రతమైన ఆహారం ద్వారా చెడు వ్యసనాల ద్వారా అనారోగ్యాలకు గురవుతున్నారని ప్రస్తుత పరిస్థితుల్లో మనం తినే ఆహారం నీరు గాలి కలుషితంతో చిన్న వయసులో ఉన్న చాలా మందికి రక్తపోటు షుగర్ లాంటి జబ్బులు రావటం చాలా బాధాకరమని క్షేత్ర స్థాయిలో పనిచేసే ఆశా వర్కర్స్ మీరు గృహాలు సందర్శించినప్పుడు వారికి మంచి ఆహార అలవాట్లు వాటి విలువ తెలియజేస్తూ ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే వారిని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చినట్లయితే వారి జబ్బును గుర్తించి ప్రాథమిక స్థాయిలోని వారి యొక్క వైద్యం అందించినట్లయితే వారు ఆ వ్యాధి నుండి త్వరగా కోలుకొనుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. హెల్ప్‌టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ చాలా సర్వేల్లో మానసిక ఒత్తిడి ద్వారా రక్తహీనత ద్వారా చిన్న వయసులోనే బాల్యవాహాలు చేయటం ద్వారా ఏడు సెకండ్లకు ఒక గర్భిణీ స్త్రీ చనిపోతుందని గర్భిణీ స్త్రీలకు పౌష్టికార అందించడంలో చాలా జాగ్రత్తలు వహించాలని వారి తినే ఆహారంలో కార్బోహైడ్రేట్స్ ప్రోటీన్స్ అందించే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిఓ పి. బ్రహ్మానందం పిహెచ్ఎన్ కే సురేఖ హెల్ప్‌టిఐ ఎం. ఈఏటి అనిల్ కుమార్ హెల్ప్ అవుట్ రిచ్ వర్కర్స్ కె.దుర్గా ఆర్ కృష్ణవేణి ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

### జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు రాజకీయాల్లో మంచి నాయకులుగా ఎదగాలని అభిమానం ఉంటే సరిపోదని నాయకత్వ లక్షణాలు కూడా పెంపొందించుకోవాలని జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. జనసేన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ రాజకీయాలలో కూటమి ప్రభుత్వానికి జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. పవన్ కళ్యాణ్ మహోన్నత ఆశయాలు కలిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ మేరకు జనసేన పార్టీకి మహేష్ చేస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడారు. అనంతరం అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మాట్లాడుతూ రాజకీయాలలో పదవులు ముఖ్యం కాదని, ప్రజా సేవ చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు కమతం సాంబశివరావు మాట్లాడుతూ పురపాలక సంఘంలో వార్డు అధ్యక్ష కార్యదర్శులుగా నియమితులైన నాయకులు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేయాలన్నారు. రానున్న పురపాలక సంఘ ఎన్నికలే లక్ష్యం గా పురపాలక సంఘంలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన నాయకులు, వార్డు అధ్యక్షులు, కమిటీ సభ్యులు, లీగల్ సెల్ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## షుగర్,గుండె జబ్బులపై అవగాహన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల, ఎన్ ఆర్ అండ్ పీ ఎం వాకర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రోటరీ కమ్యూనిటీ హాలులో డాక్టర్ ఇస్తర్ల బాబూరావు ఆధ్వర్యంలో షుగర్,గుండె జబ్బులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ధూమపానం, మద్యపానం మానివేయాలన్నారు. ప్రోటీన్లు గల ఆహారం ఆకలి అయినపుడు మాత్రమే తీసుకోవాలని తెలిపారు. రోజు తగినంత నిద్ర, క్రమం తప్పకుండా వ్యాయామం, శారీరక శ్రమ, మానసిక ప్రశాంతత వలన చాలా జబ్బుల నుండి బయట పడవచ్చునన్నారు. గుండెకు సంబంధించి ఏదైనా నొప్పిగా అనిపిస్తే డాక్టరును కలిసి వైద్య సలహా పాటించాలన్నారు. షుగర్, రక్తపోటు, గుండె జబ్బులు, క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వరరావు, పోలుదాసు రామకృష్ణ, గ్రంథి నారాయణమూర్తి, జివై ప్రసాద్, డివి సురేష్, చింతా రమేష్, సుభాషిణి, వీరాంజనేయులు, గుర్రం బద్రి, పూర్ణ, తిరుపతిరావు, జి రమేష్, స్వామి, రోటరీ, వాకింగ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పశుపోషకులు జాగ్రత్తలు తీసుకోవాలి: రమేష్‌బాబు

విశాలాంధ్ర - అద్దంకి : వేసవిలో పశువులకు ఎండ వేడిమి తగలకుండా పశు పోషకులు జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఒంగోలు డాక్టర్ ఏ రమేష్ బాబు తెలిపారు. సోమవారం ఆయన అద్దంకి పశువైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు రోజు 60 నుంచి 70 లీటర్లు చల్లని నీటిని తాపించాలన్నారు. పచ్చి గడ్డిని ఆహారంగా ఇవ్వాలన్నారు. పశువుల షెడ్లు చుట్టూ పల్చటి పట్టలు ఏర్పాటు చేసి నీటితో తడపాలన్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో పశువులను మేతకు వదలాలన్నారు. ప్రభుత్వం కల్పించిన పశు భీమా చేయించాలన్నారు. 75 శాతం రాయితీపై గడ్డి విత్తనాలు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా, ఎం మోహన్ రావు పాల్గొన్నారు.

# కార్యకర్తలను గృహ సారధులుగా ఎంపిక చేయాలి

- టీడీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి
- కనిగిరిని అభివృద్ధి చేయటమే లక్ష్యం
- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**విశాలాంధ్ర-పామూరు :** 60 కుటుంబాలలో ఒక పురుషుడు ఒక మహిళను కుటుంబ సాధికారిక సారధులుగా సమష్టి నాయకత్వంతో ఎంపిక చేసుకోవాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక శేష మహల్ థియేటర్ ఆవరణలో టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండల నాయకుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గృహ సారధులుకు కేటాయించిన 60 కుటుంబాలు లో అర్హులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అధికారుల ద్వారా అందించే విధంగా బాధ్యతలు ఉంటాయన్నారు. ఈనెల 2న పీసి పల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు భూమి పూజ జరిగిందన్నారు. ప్లాంట్ ఏర్పాటు జరగదని ప్రచారం సాగిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దన్నారు. రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ తప్పకుండా ఏర్పాటు చేయడం జరుగుతుందని, వేలాదిమంది రైతులకు యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు ఆలోచనలకు అనుగుణముగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతోమంది ని పార్టీలకు అతీతంగా ఆదుకోవడం జరుగుతున్నదన్నారు. ఆపదలో ఉన్న కార్యకర్తలను, నాయకులను పార్టీ తప్పకుండా ఆదుకుంటుందన్నారు. నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి నియోజకవర్గం అభివృద్ధి కోసం చేస్తున్న కృషికి సహకారం అందించి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం గ్రామాలలో నాయకత్వంపై ఉందన్నారు. పార్టీ బలోపేతానికి నూతన నాయకత్వం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముందుగా ఇటీవల మరణించిన మాజీ జెడ్పిటిసి మోరబోయిన హుస్సేన్‌రావు యాదవ్‌కు సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది. కార్యక్రమంలో మోకోడు ప్రాజెక్ట్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, బొల్లా నరసింహారావు చౌదరి, ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, షేక్ గౌస్ బాషా, షేక్ కాజా రహమతుల్లా, గుంటుపల్లి శ్రీనివాసులు, నర్సింగ్ సాంబయ్య, ఇర్రి కోటిరెడ్డి,గోళ్ళ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**విశాలాంధ్ర - రేపల్లె :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని టీడీపీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ, మంచినీరు చలివేంద్రంలో ఏర్పాటు చేయడం పట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులను శివప్రసాద్ అభినందించారు. స్వచ్ఛంద సంస్థలు పట్నంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాలేపల్లి ఈశ్వర్ బాబు, కార్యదర్శి తడికమళ్ళ బాబి, కోశాధికారి తూనుగుంట్ల రాజేష్, టీడీపీ వాణిజ్య విభాగం కన్వీనర్ ఆలపాటి వేణుగోపాలరావు, మధుసూదన్ రావు, తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, పలువురు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం

**విశాలాంధ్ర - బాపట్ల :** నెహ్రూ యువ కేంద్రం,దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రోజ్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా రాజీవ్‌గాంధీ కాలనీలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమంతో పాటు ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు తెలిపారు. డీసీఏటీవో ఎస్‌బి మహమ్మద్ సాదిక్ మాట్లాడుతూ టీబీ లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వాసుపత్రిలో పరీక్ష చేయించుకుని వ్యాధి నిర్ధారించుకుని సకాలంలో మందులు వాడటం వలన వ్యాధి నుండి ఉపసమానం కలుగుతుందన్నారు. రాజీవ్ గాంధీ కాలనీ యూపీహెచ్‌సీ డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని దగ్గినప్పుడు తుమ్మినప్పుడు చేతి రుమాలు అడ్డు పెట్టుకోవాలని సకాలంలో మందులు వాడటం వ్యాధి తగ్గుతుందన్నారు. ఆరోగ్య సిబ్బంది ఎస్వీ మహమ్మద్ సాదిక్, డాక్టర్ కళ్యాణ్, నల్లమోతు శ్యామ్యూల్ జాన్సన్, గూదె రాజారావు, సిహెచ్ ప్రఫుల్ల, డి కార్తీక్, డి ధనుంజయ్, పి ప్రసాద్, శ్రీలత తదితరులున్నారు.

## మజ్జిగ పంపిణీ అభినందనీయం

**విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :** వేసవి కాలంలో జిల్లా నలుమూలల నుంచి బాపట్లకు కలెక్టరేట్ కార్యాలయానికి అర్జీదారులకి కలెక్టరేట్ ప్రాంగణ ఆవరణలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి అన్నారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన మజ్జిగ సరఫరా కార్యక్రమాన్ని కమిషనర్ రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పాత బస్టాండ్,కొత్త బస్టాండ్ జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో మజ్జిగ సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి,కోశాధికారి జోగి సువర్ణ రాజు,మద్దిబోయిన గోపి,విన్నకోట శ్రీనివాసరావు, బండ్రెడ్డి అంకమ్మరావు,బొగ్గవరపు శివ,పవన్,నరాలశెట్టి నాగరాజు, భీమా కోటేశ్వరరావు,రాము,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**విశాలాంధ్ర - నిజాంపట్నం :** మనిషికి ఆరోగ్యానికి మించిన ఆస్తి మరేమీలేదని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగార్జున అన్నారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన నవ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుదామని పిలుపునిచ్చారు.ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపు కోవడం జరుగుతుందన్నారు.ఆరోగ్యం జీవితంలో చాలా ముఖ్యమని ఏది లేకపోయినా సంపాదించుకోవచ్చని ఆరోగ్యం మాత్రం సంపాదించుకోలేమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రస్తుత వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున ఎండబారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మురళి, కాసుల అరుణ, పీహెచ్ఎన్ లక్ష్మీ, హెచ్వి మాధవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**విశాలాంధ్ర - నిజాంపట్నం :** వేసవి ఎండలు మండుతున్న దృష్ట్యా దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రంను ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి సంయుక్తంగా సూచించారు.నిజాంపట్నం తహసీల్దార్ వారి కార్యాలయం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సోమవారం వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల మీద ప్రజలు వస్తుంటారని ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వారి దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో చలివేంద్రంను ఏర్పాటు చేశామన్నారు.వేసవి కాలం పూర్తయ్యే వరకు రెవిన్యూ సిబ్బంది పర్యవేక్షణలో నిరంతరం మంచి నీళ్లను అందుబాటులో ఉంచుతామని ఈ చలివేంద్రంను ప్రజలు, ప్రయాణికులు ఉపయోగించుకోని దాహార్తిని తీర్చుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రేపల్లె పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు

**విశాలాంధ్ర - రేపల్లె :** రేపల్లె మున్సిపాలిటీకి ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు 4.కోట్లు రూపాయలు మంజూరు చేయించారని మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు. రూ.2 కోట్లతో పురపాలక సంఘ అతిథి గృహం నిర్మాణానికి, ఒక కోటతో సిమెంట్ రోడ్లు,మురుగు కాలువలు నిర్మాణం, రూ.35 లక్షలతో చంద్రమౌళి పార్కులో గ్రంథాలయ నూతన భవనం,రూ.65లక్షలతో 2,3,4,5 వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తూ మంత్రి సత్య ప్రసాద్ కృషి చేశారని కమిషనర్ సాంబశివరావు తెలిపారు.

## రెండు బైకులు ఢీ.. ముగ్గురికి గాయాలు

**విశాలాంధ్ర-మార్కాపురం :** రెండు బైకులు ఢీకొని ముగ్గురికిగాయాలైన సంఘటన సోమవారం మధ్యాహ్నం మార్కాపురం మండలంలోని చింతగుంట్లలో జరిగింది. గ్రామంలో జరుగుతున్న కొలుపులకు పెద్దారవీడు మండలం గుండంచర్ల గ్రామానికి చెందిన ఆరెపల్లి సుబ్బారావు తన ద్విచక్ర వాహనం మార్కాపురం వైపుకు వస్తుండగా చింతగుంట్ల గ్రామ సమీపంలో ఒంగోలుకు చెందిన శ్రీరంగ, పాండు ఇరువురు ద్విచక్ర వాహనం వస్తూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో రెండు వాహనాలపై ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. ఇవారిని అంబులెన్స్లో జిజిహెచ్కు తరలించి చికిత్స చేస్తున్నారు. వైద్య సిబ్బంది ప్రమాద వివరాలను రూరల్ పోలీసులకు తెలిపారు.

# పవన్ కళ్యాణ్ సేవలు అభినందనీయం

### నియోజవర్గ జేపసీ నాయకుడు తాటి యల్లమంద

**విశాలాంధ్ర-పొన్నలూరు :** అడవి తల్లి బాటతో గిరిజన గ్రామాలకు పవన్ కళ్యాణ్ ఆదివాసులకు అండగా ఉంటామంటూ భరోసా ఇవ్వటం ఎంతో అభినందనీయమని కొండపి నియోజకవర్గ జేపసీ నాయకుడు తాటి యల్లమంద సోమవారం అభినందనలు తెలియజేశారు. గిరిజనుల గ్రామాల అభివృద్ధికి లక్ష్యంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడవి తల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీవీటీజీ గ్రామాలలో అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసింది.

అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాల్లో రహదారులు, పాఠశాలలు తాగునీటి సౌకర్యం ఆరోగ్య కేంద్రాలు అంగన్వాడి కేంద్రాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. జేపసీ తరఫున పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలియజేశారు.

# వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

## జిల్లా ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు: వృత్తి నైపుణ్యం పెంచుకుని స్వయం ఉపాధివైపు యువతను తీసుకు వెళ్లాలన్న లక్ష్యంతో ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజయ వాడకు చెందిన ప్రైవేట్ గ్రూప్ వారి సౌజన్యంతో గత నెల 16వ తేదీన యర్రగొండపాలెంలో నిరుద్యోగ యువతకై నిర్వహించిన జాబ్‌మేళా కు హాజరై వివిధ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన 32 మందికి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ దామోదర్ నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతను ఉపాధి వైపు నడిపించేందుకు ఈ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా తిరుపతి లోని గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ కంపెనీకి 5 మంది, వైజాగ్ లోని లింగువా ఫ్రాంకా సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ కంపెనీకి 10 మంది, హైదరాబాద్ లోని జొమాటో వేర్ హౌస్ కంపెనీకి 17 మందికి అన్ని ఉచిత సదుపాయాలతో నెలకు రూ.15000 నుండి రూ. 20,000 కనీస వేతనంతో ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు జీతం ఎంత వస్తుందనే అంశంపైన డిసిషన్ ఉండకూడదని, మొదట చిన్న ఉద్యోగం అని తేలికగా తీసుకోకుండా కష్టపడి పనిచేయడం అనేది ఒక అలవాటుగా మార్చు కోవడంతో పాటు ఏ ప్రాంతంలో అయిన పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఉద్యోగం రావడమే ముఖ్యం కాదని అందులో రాణించ డం కూడా అంతే ముఖ్యమని అన్నారు. తమ భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగి పది మందికి ఆదర్శంగా నిల వాలన్నారు. యువత తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏది లేదని, యువతీ యువకులు తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగాలు చేసు కొని కుటుంబానికి అండగా నిలబ డాలని సూచించారు. మనకు నచ్చిన వృత్తి నైపుణ్యం ఉన్నా రంగాల్లో ఉద్యోగాలు చేయడం చాలా ఉత్తమ మని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మిగ తావన్నీ వాటంతట అవే మన దగ్గరకు వస్తాయని అభిప్రాయ పడ్డారు. చదువుకున్న యువత మారు తున్న కాలానికి అనుగుణంగా పోటీ పడాలని, సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్నవారికి అధిక శాలరీ ఆఫర్ చేసేందుకు ప్రైవేట్, కార్పొరేట్ కంపె నీలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముమ్మందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగం చేయాలని ఎవరు నమ్మలో తెలియక చాలామంది మోసపోతుంటారని, ఎవరైనా డబ్బులకు గవర్నమెంట్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పితే నమ్మవద్దని సూచించారు. ఈ జాబ్ మేళాను విజయవంతం చేయడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, పివిఎన్ఆర్ ప్రైవేట్ గ్రూప్ సీఈఓ పి. గోపీచంద్ మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేశారు.

## బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -చీమకుర్తి: ఆదివారం ప్రకాశం జిల్లా వైయస్సార్‌సీపి అధ్యక్షులు,దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గ వైయస్సార్‌సీపి నాయకులతో కలిసి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ మెరుగు నాగార్జున వీరితో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు మొదలైన వారు ఉన్నారు.

## నాలుగు కంప్యూటర్లు బహూకరణ

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తి తహసీల్దార్ కార్యాలయానికి రోజువారి వచ్చి వివిధ రకాల అప్లికేషన్లు పరిష్కరించుటకు కంప్యూటర్లను కొరతగా ఉన్న విషయంను కె.వి. పాలెం గ్రామస్తులు ఎన్నారై నల్లూరి వెంకట శేష దృష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే స్పందించి వారి ట్రస్ట్ నల్లూరి ఫౌండేషన్ ద్వారా సోమవారం నాలుగు కంప్యూటర్లను తాసిల్దార్ బ్రహ్మయ్యకి అందజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు వెంకట శేషయ్య మాట్లాడుతూ చీమకుర్తి మండల పరిధిలోని రైతులు ప్రజలు, విద్యార్థులకు వివిధ సర్టిఫికెట్లు మంజూరు చేయు విషయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు తమ ట్రస్టు తరపున నాలుగు కంప్యూటర్ అందజేయడం జరిగిందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో తమ ట్రస్టు తరుపున సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. తహసీల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ నల్లూరి ట్రస్టు తరుపున కార్యాలయాన్ని కలిగిన వెంటనే కంప్యూటర్ అందజేసినందుకు నల్లూరు వెంకటశేషయ్యకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్, మండల మండల టిడిపి అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందిమళ్ళ గంగాధర్, టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, రాయపాటి వెంకట రాంబాబు,రామినేని యోగయ్య,వేల్పుల వెంకటేశ్వర్లు, పాలడుగు వెంకట నారాయణ,కేవీ పాలెం సర్పంచ్ బక్క శ్రీనివాస రావు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి.యం. జన మన్ పథకం

# అమలుపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : గత 5 సం.లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు ప్రకాశం జిల్లాలో ప్రధాన్ మంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం అమలు, పురోగతి, నిధులు, లబ్ధిదారులు, అవగాహన కార్యక్రమాల గురించి ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దీనికి కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయ్ కీ సమాధానమిస్తూ దేశంలో 75 ఆదిమ దుర్బల గిరిజన సంఘాల ప్రజల సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి కోసం ప్రధాన్ మంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పి.యం.జనమన్) పథకాన్ని 2023నవంబర్ 25 నుండి ప్రభుత్వం అమలుచేయుచున్నది.

## ఘనంగా శ్రీ సూర్య విద్యానికేతన్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక మంగమూరు రోడ్డు లోని శ్రీ సూర్య విద్యానికేతన్ 25వ వార్షిక మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు కమిషనర్ వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన పిల్లలలో ఉన్న అటువంటి నైపుణ్యత కళలను వెలికి తీయడం వలన వారి భవిష్యత్తుకు ఎంతగానో దోహదప డుతుందని అన్నారు.శ్రీ సూర్య విద్యానికేతన్ కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ శ్రీ సూర్య విద్యానికేతన్ సంస్థ ప్రారంభించి 25 సంవత్సరాల అయిందని సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ జరుపుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. జడ్పీ కాలనీలోని మా రెండవ బ్రాంచ్ స్కూల్ యాన్యువల్ డే సెలబ్రేషన్ కాలనీవాసులు విద్యార్థిని విద్యార్థులు మధ్య జరుపుకోవడం మాకు చాలా ఆనందాన్నిచ్చిందని అన్నారు. మాకు తోడ్పాటు ఇచ్చినటువంటి తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు మా స్కూల్లోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పలు పోటీ పరీక్షలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ మాధవి, ఉపాధ్యాయులు గుంటూరు రంజిత్,రామాల శ్రీనివాసరెడ్డి, రమణమ్మ, సౌఖ్య, ఝాన్సీ మరియు అనీషా తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలను

# పునరుద్ధరించాలి

### -కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్త బిఆర్ గౌస్

విశాలాంధ్ర-ఒంగోలు: పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదని, పేరుకే రైజింగ్ స్టేట్ కాని వైద్య సేవలకు దిక్కు లేదని ఒంగో లు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త బి ఆర్ గౌస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పరిపాలనలో పేదల ఆరోగ్య సంజీవని ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా మారిందని, పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేకుండా పోయిందని,పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యిందని, ఆరోగ్య శ్రీ కి రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం సిగ్గుచేటని, వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలిపించి,తక్షణం వైద్య సేవలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని బి ఆర్ గౌస్ డిమాండ్ చేశారు.

## అధునాతన ఫీచర్‌లతో అర్బన్ క్రూయిజర్ హైరైడర్

విశాలాంధ్ర- ఒంగోలు: టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) సోమ వారం అర్బన్ క్రూయిజర్ హైరైడ ర్‌లో భద్రత, సౌకర్యం మరియు సౌలభ్యాన్ని పునర్నిర్వచించే ఫీచర్ అప్‌గ్రేడ్‌లను ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. భారతదేశపు మొట్టమొదటి సెల్ఫ్-ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ ఎస్ యు వి గా గుర్తింపు పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఇప్పటికే 1 లక్ష వాహనాల అమ్మకాల మైలురాయిని దాటింది. ఇది దాని వినూత్న సాంకేతికత, అసాధారణమైన ఇంధన సామర్థ్యం, శక్తివంతమైన పనితీరు, ప్రీమియం డ్రైవింగ్ అనుభవంతో హృదయాలను గెలుచుకుంటూనే ఉంది.అర్బన్ క్రూయిజర్ హైరైడర్ పరిచయం గురించి సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ, "ఎస్ యు వి సెగ్మెంట్ అభివృద్ధి చెందుతున్న కొద్దీ, మేము మా శ్రేణిని మెరుగు పరుస్తూనే ఉన్నాము. తాజా అర్బన్ క్రూయిజర్ హైరైడర్ అనేది అత్యుత్తమ సాంకేతికత, అధునాతన భద్రత , ఉన్నతమైన సౌకర్యం అందించాలనే మా నిబద్ధతకు నిదర్శనం. ఈ తాజా అప్‌గ్రేడ్‌లతో, హైరైడర్ మరింతమంది వినియోగదారులను ఆకర్షిస్తుందని, భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎస్‌యువిలలో ఒకటిగా దాని స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటుందని విశ్వసిస్తున్నాము" అని అన్నారు.మెరుగైన ఫీచర్ అప్‌గ్రేడ్‌లతో కూడిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఆకర్షణీ యమైన ప్రారంభధర రూ. 11.34 లక్షల ఎక్స్ షోరూమ్ తో లభిస్తుంది. అర్బన్ క్రూయిజర్ హైరైడర్ కోసం బుకింగ్‌లు ఇప్పుడు తెరవబ డ్డాయి. కస్టమర్‌లు తమ సమీప టొయోటా డీలర్‌షిప్‌ను సందర్శించవచ్చు.

## ఘనంగా బ్రిలియంట్ కంప్యూటర్స్ వార్షికోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక అంజయ్యలో గల బ్రిలియంట్ సంస్థ ప్రధాన కార్యలయంలో ఘనంగా 30వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ న్యామతుల్లా బాషా, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తహూరులు భారీ కేక్ కట్ చేసి సిబ్బంది, విద్యార్థులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలో డాక్టర్ న్యాయతుల్లా బాషా మాట్లాడుతూ సాంకేతిక విద్యతో అత్యంత ఉపయోగ కరమైన కోర్సులను ప్రకాశం జిల్లాకు అందించడంలో సంస్థ ఎప్పుడు ముందుంటుందన్నారు. కంప్యూటర్ శిక్షణతో పాటు ఉన్నత సాఫ్ట్ వేర్ సంస్థలు అయిన (మైక్రోసాఫ్ట్, ఒరాకిల్, ఏఎస్ డబ్ల్యూ) లాంటి మరెన్నో సంస్థల నుంచి ఆథరైజేషన్ పొంది సర్టిఫికేషన్సును అందిస్తున్న ఏకైక సంస్థ అన్నారు. దీంతో పాటు ఫారన్ ఎడ్యుకేషన్, సాఫ్ట్వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్‌ను ప్రకాశం జిల్లా వాసులకు అందిస్తున్నా మన్నారు. ఏప్రిల్ 10 వ తేదీలోపు సంస్థ ప్రధాన కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని తెలియజేశారు. సంస్థ కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ అఖిల్, టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్లపైకి మురుగునీరు...

## పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి నార్కెట్పల్లి హైవే లోని కొమ్మలపాడు రోడ్డు పక్కన మసీదు బజారులో మురుగునీరు రోడ్డు పైకి రావడంతో గ్రామస్తులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పంచాయతీ అధికారులకు నాం హైవే అధికారులకు ఆ బజారు ప్రజానీకం మొరపెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోవడంతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు గ్రామస్తులు సమస్యను వివరించడం జరిగింది. అయినప్పటికీ సమస్య కొలికి రాకపోవడంతో ఆదివారం రాత్రి గ్రామస్తులు రోడ్డుపైకి వచ్చి సైడ్ కాల్వలో మురుగు నీటిని తొలగించేందుకు జెసిబి సహాయంతో రావడంతో అక్కడ కొంతమంది పనులకు అడ్డు రావడంతో వాగ్వాదం జరిగింది. మురుగునీటి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కొమ్మలపాడు అబూబకర్ మసీదు వాసులు కోరుకుంటున్నారు.

## మొక్కజొన్న రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామంలో నూజివీడు సీడ్స్ కంపెనీ వారు. రైతులకు మొక్కజొన్న పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూనూరు గన్నవరం, చింతగుంతటపాలెం, గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిఆర్ఎం కే శివరామయ్య మాట్లాడుతూ అధిక దిగుబడులు సాధించటంలో విన్నర్ ఎన్ఎంహెచ్ 8352 రకం మొక్కజొన్న విత్తనాలు అధిక దిగుబడులను సాధిస్తుందని ఎకరానికి 45 నుంచి 50 క్వింటాల వరకు దిగుబడి వస్తుందన్నారు. ఈ రకం బట్టకు నెమ్మకు తట్టుకుంటుందని , బలమైన వేరు వ్యవస్థ ఉండటం వలన బాగాగాలి వీసిన కూడా పడకుండా తట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ తాళ్లూరి సాంబశివ రావు, రైతులు జి.రాజా, ఈ.వాసు, సుబ్బారావు రవి తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర - అద్దంకి : నియోజకవర్గంలో ఏడు నూతన కమ్యూనిటీ హాల్స్ నిర్మించనున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇందుకుగాను 2.30 కోట్లు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో ప్రాసంగులపాడు, పమిడిపాడు, కుంకుపాడు, మోదేపల్లి, భూదవాడ, కొమ్మినేనివారిపాలెంలో ఎస్సీ వర్గానికి.. కొమ్మాలపాడులో కాపు సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్స్ కేటాయించడం జరిగిందని తెలిపారు.

## 12న రామతీర్థం తిరునాళ్ల

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తి మండల రామతీర్థం తిరునాళ్లు 12వ తేదీ సందర్భంగా ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభతడికను బూచేపల్లి కళ్యాణ మండపం నుండి రామతీర్థం వరకు రేపు ఉదయం 9 గంటలకు ఊరేగింపుగా తీసుకెళతామని మండల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు,పట్టణ పార్టీ అధ్యక్షులు కిష్టిపాటి శేఖర్ రెడ్డి, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## 8 నుంచి పోషణ్ పక్వాడ

విశాలాంధ్ర - నిజాంపట్నం : మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుండి 22 వ తేదీ వరకు పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పల్లపట్ల ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.అనసూయ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు, మహిళలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, మొదటి 1000 రోజుల సంరక్షణ (ఒక స్త్రీ గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు తీసుకోవలసిన జాగ్రత్తలు), పిల్లల్లో పోషకాహారం ఎలా నివారించాలి, పిల్లలలో ఊబకాయాన్ని తగ్గించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలి ఎలా అలవాటు చేయాలి అనే అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి అంగన్వాడి, పంచాయతీలు, సచివా లయాలు, మండల స్థాయిలలో సమావేశాలు ఏర్పాటు చేసి పెరుగుదల పర్యవేక్షణ, ఆరోగ్య తనిఖీలు, తాగునీరు, హ్యాండ్ వాష్, లబ్ధిదారుల ముందస్తు నమోదు, చిరుధాన్యాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని లబ్ధిదారులకు పూర్తి అవగాహన కల్పించి పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీడీపీఓ సూచించారు.

## ఏపీ బ్రాహ్మణ సమైక్య సంఘం కార్యదర్శిగా 'రావూరి'

విశాలాంధ్ర - చెరుకుపల్లి : బ్రాహ్మణ సేవా సంఘం ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి సంఘానికి తలలో నాలుకలా సంఘ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషిచేసిన రావూరి ఆంజనేయులుకు రాష్ట్ర బ్రాహ్మణ సమైక్య సంఘం కార్యదర్శిగా పదవి లభించటం అభినందనీయమని బాపట్ల జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు శరత్చంద్ర అన్నారు. రావూరికి ఏపీ బి ఎస్ ఎస్ కోశాధికారిగా పదవి ఎన్నుకున్న సందర్భంగా మండల బ్రాహ్మణ, అర్చక, పురోహిత సంఘం ఆధ్వర్యంలో శాస్త్రి కళ్యాణమండపంలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. తొలుత స్థానిక ఐలాండ్ సెంటర్ నుండి మంగళ వాయిద్యాలతో ఆయనను కళ్యాణ మండపం వరకు ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. అనంతరం ఆయనను పూలమాలలు ఘనంగా సత్కరించారు. ఏపీ బి ఎస్ ఎస్ కోశాధికారి పులిపాక ప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు ప్రముఖ న్యాయవాది పిఎస్బి శర్మ, ప్రముఖ వైద్యులు నడింపల్లి వెంకట సుబ్బారావు, పొన్నపల్లి సుబ్రహ్మణ్య సోమయాజులు,మండల బ్రాహ్మణ సంఘ నాయకులు చావలి శ్రీధర్ శర్మ, మల్లెల కృష్ణమూర్తి, చెరుకుపల్లి రామసుబ్బారావు, నూతలపాటి భాను ప్రసాద్, రావూరి శేషబాబు, బొమ్మిడి శ్రీనివాసరావు, అచ్యుత మణి, పొన్నపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడిని ప్రజలంతా తప్పనిసరిగా అనుసరించాలని స్థానిక శృతి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హెబ్సి రోజా అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో, ఆరోగ్యకరమైన జీవన విధానంతో ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల న్నారు. ప్రస్తుత పరిస్థితులలో కొన్ని భయంకరమైన ఆరోగ్య సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయన్నారు. వాటిని దరిచేరకుండా ముందస్తుగా సరైన జీవన విధానాన్ని అమలు చేస్తే వాటి నుండి వచ్చే జబ్బులను నివారించుకోవచ్చు అన్నారు. సక్రమమైన జీవన విధానమే ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రానైట్ ఫ్యాక్టరీ ప్రారంభం

విశాలాంధ్ర - బల్లికురవ : ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఆర్థిక అభివృద్ధి సాధించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.సోమవారం వేమవరం గ్రామానికి చెందిన గొట్టిపాటి మారుతి నూతనంగా నిర్మించిన మారుతి గ్రానైట్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతులైన యువకులు స్వయం ఉపాధి రంగాల వైపు మొగ్గు చూపుతూ ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకుంటూ నలుగురికి జీవనోపాధి కల్పించడం అభినందనీయమన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకు ఎవరైనా ముందుకు వస్తే కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బల్లికురవ ఎస్సైగా నాగరాజు

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ నూతన ఎస్సైగా వై నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ జీవి చౌదరి బదిలీపై వెళ్లారు. బాపట్ల విఆర్లో పనిచేస్తూ బదిలీపై ఎస్సై నాగరాజు ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ బల్లికురవ మండలంలో గతంలో పనిచేసిన అనుభవంతో మండలంపై పూర్తి అవగాహన కలిగి ఉందని గ్రామాలలో శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేస్తానన్నారు. శాంతిభద్రతలకు విగాతకం కల్గిస్తే ఉపేక్షించేది లేదన్నారు. టీడీపీ మండల సీనియర్ నాయకులు మలినీడి గోవిందరావు,తెలుగు యువత అధ్యక్షుడు దూళిపాళ్ళ హనుమంతరావు తదితరులు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని నల్లమోతువారిపాలెంలో రాసూరి సాంబయ్య కుటుంబీకుల పూరిళ్ళు పూర్తిగా అగ్ని కాలిపోవడంతో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో రాసూరి సాంబయ్యకి రూ.10000 నగదు, దుప్పట్లు, వస్త్రాలు పార్టీ ముఖ్య నాయకులతో కలసి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి,నల్లమోతువారిపాలెం గ్రామ అధ్యక్షులు గరిగంటి శ్రీనివాసరావు, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు కారుమూరి అంజనేష్,పసుపులేటి మహేష్,దాసరి వినోద్, కోకి రాజశేఖర్ రెడ్డి, పడమటి ధర్మారావు, మడసాని బాలాజీ, సాయిన రాంబాబు, విష్ణుమొలకల చంద్ర మోహన్, సంగీత ఏసోబు సూరినేని రాజేష్, విన్నకోట, అశోక్,దండుప్రోలు కిషోర్,కంచర్లపల్లి నరేంద్ర,జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## చందోలు ఎస్ఐగా వెంకటశివకుమార్

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : చందోలు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఎం.వెంకట శివకుమార్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన ఆర్.స్వామి శ్రీనివాస్ విఆర్కు వెళ్లారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. ప్రజలతో మైత్రీ భావం కొనసాగిస్తామన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల కట్టడికి నిరంతరం ప్రత్యేక నిఘా ఉంచుతామని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు. నూతన ఎస్ఐ వెంకటశివ కుమార్కు స్టేషన్ సిబ్బంది, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.